


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 329 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 26-11-2026








## ఏపీ సొంత ఆదాయంలో
# 18.7 శాతం వృద్ధి

- రాష్ట్ర సొంత ఆదాయంలో 18.7 శాతం వృద్ధి నమోదు
- ప్రజలపై భారం లేకుండా ఆదాయం పెంచాలన్న సీఎం చంద్రబాబు
- నవంబర్ 23 నాటికే 58 శాతం వార్షిక లక్ష్యం పూర్తి
- వాణిజ్య, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ శాఖల్లో పెరిగిన రాబడి
- పన్నుల పరిశీలన, ఆడిట్‌లలో ఏఐ సాంకేతికత వినియోగం





రాష్ట్రంలో ఆదాయార్జన శాఖల పనితీరు, రాబడి వృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, పరిపాలనా సంస్కరణలు, క్షేత్రస్థాయి అభివృద్ధి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఈ సందర్భంగా వెల్లడైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు స్పెషల్ మార్జిన్‌తో కలిపి రాష్ట్ర సొంత ఆదాయం రూ.74,342 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయానికి నమోదైన రూ.62,604 కోట్లతో పోలిస్తే ఇది రూ.11,738 కోట్లు అధికమని, మొత్తంగా 18.7 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ (సాయి ప్రసాద్)తో పాటు ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, గనులు, రవాణా, పురపాలక, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర వార్షిక ఆదాయ లక్ష్యం రూ.1,27,506 కోట్లు కాగా, నవంబర్ 23 నాటికే అందులో 58 శాతం మేర సాధించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో 18.8 శాతం, పన్నేతర ఆదాయంలో 31.3 శాతం వృద్ధి నమోదైంది. పన్ను ఆదాయం గతేడాది రూ.53,692 కోట్లు ఉండగా, ఈ ఏడాది రూ.10,104 కోట్లు పెరిగి రూ.63,796 కోట్లకు చేరింది. అలాగే పన్నేతర ఆదాయం రూ.1,330 కోట్ల నుంచి రూ.2,091 కోట్లకు ఎగబాకింది.

**శాఖల వారీగా ఆదాయ వివరాలు:**

వాణిజ్య పన్నులు: 18.3 శాతం వృద్ధితో రూ.5,917 కోట్ల మేర అదనపు ఆదాయం నమోదైంది.

మిగతా 2లో



## అంతర్జాతీయ
# ఈవెంట్లకు తెలంగాణ వేదిక

- డిసెంబర్ 11 నుంచి తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్
- ఎల్బీ స్టేడియంలో ప్రారంభోత్సవం గచ్చిబౌలిలో ముగింపు వేడుకలు
- ఉమ్మడి జిల్లాల వారీగా మంత్రులకు పర్యవేక్షణ బాధ్యతలు
- తొలిసారి ప్రదర్శన క్రీడగా తెలంగాణ సంప్రదాయ కర్రసాము
- క్రీడా పోటీల నిర్వహణకు రూ.203 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఈ క్రమంలో రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక క్రీడల ఏర్పాట్ల పురోగతిపై క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. యువతలో నూతన ఉత్సాహం నింపేలా డిసెంబర్ 11న ఖేలో ఇండియా పోటీలను అత్యంత అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రారంభ వేడుకలను హైదరాబాద్‌లోని

మిగతాది 2లో



'మైటీడీపీ'లో 10 లక్షల సభ్యత్వాలు..
# లోకేశ్ హర్షం

- మైటీడీపీ యాప్‌లో 10 లక్షల మార్కు దాటిన సభ్యత్వాలు
- కార్యకర్తే పార్టీకి అసలైన బలం, బలగమన్న మంత్రి నారా లోకేశ్
- కష్టపడే కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టీకరణ
- డిజిటల్ పార్టీ నిర్వహణలో ప్రాంతీయ పార్టీల్లో సరికొత్త మైలురాయి

కార్యకర్తే అధినేత అని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగమని ఏపీ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీకి, కార్యకర్తకు మధ్య డిజిటల్ వారధిగా రూపొందించిన

## కిషన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభం..
# పాల్గొన్న సినీ నటుడు వెంకటేశ్

- అంబర్‌పేట నుంచి ముషీరాబాద్‌కు కిషన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక పాదయాత్ర
- డ్రగ్స్ రహిత భారత్ కోసం హైదరాబాద్‌లో చైతన్య యాత్ర.. వెంకటేశ్ సంఘీభావం
- మూడు రోజుల పాటు 30 కిలోమీటర్లు.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ వాకథాన్

హైదరాబాద్‌లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన 'హైదరాబాద్ వాక్స్ ఫర్





## "మేం బిచ్చగాళ్లం కాదు"..
## యూపీలో కాంగ్రెస్, ఎస్పీ
# మధ్య సీట్ల చిచ్చు

- ఎస్పీ ఏకపక్షంగా ఐదుగురు అభ్యర్థుల ప్రకటన
- కాంగ్రెస్ అడుగుతున్నది 100 పైగా.. ఎస్పీ ఇస్తామనేది 26 సీట్లే

## సినిమా ఎంతో స్ఫూర్తిదాయకంగా
# ఉందని ప్రశంస.

- 'ఆకాశంలో ఒక తార' చిత్రాన్ని వీక్షించిన ఏపీ హోంమంత్రి అనిత
- సినిమా ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందంటూ ప్రశంసల జల్లు
- కుటుంబ సమేతంగా చూడదగ్గ అద్భుత చిత్రమని వెల్లడి
- నటీనటులు దుల్కర్, సాత్వికల అభినయంపై ప్రత్యేక ప్రశంసలు
- దర్శకుడు పవన్ సాధినేని, నిర్మాతలకు మంత్రి శుభాకాంక్షలు



దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఆకాశంలో ఒక తార' చిత్రంపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. తాజాగా ఈ సినిమాను వీక్షించిన ఆమె, చిత్ర విశేషాలను పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కథాంశం, భావోద్వేగ సన్నివేశాలు, సమాజానికి ఇచ్చే స్ఫూర్తిదాయక సందేశం తనను ఎంతగానో ఆలోచింపజేశాయని ఆమె పేర్కొన్నారు.

మిగతాది 2లో

## 201 మండలాల్లో పంచాయతీ
# ఎన్నికలు!

- రేపు ఏపీ వ్యాప్తంగా తొలి విడత స్థానిక ఎన్నికల పోలింగ్
- గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్
- పంచాయతీ ఎన్నికల ఫలితాలు రేపు సాయంత్రానికే వెల్లడి
- నాలుగు కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీల్లోనూ రేపే ఎన్నికలు
- పట్టణ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు నవంబర్ 30న నిర్వహణ





ఆంధ్రప్రదేశ్‌లో రేపు (గురువారం, నవంబర్ 26) ఎన్నికల సందడి నెలకొననుంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఓటు పండుగ వాతావరణం కనిపించనుంది. పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 26 జిల్లాల పరిధిలోని 201 మండలాల్లో పంచాయతీ ఎన్నికలతో పాటు, గతంలో వివిధ కారణాలతో వాయిదా పడిన 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/ నగర పంచాయతీలకు రేపు ఉదయం నుంచే పోలింగ్ ప్రారంభం కానుంది.

**పల్లెల్లో పోలింగ్, లెక్కింపు రేపే..**

గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ సందడి ఉదయం 7 గంటలకే మొదలుకానుంది. తొలి విడతలో మొత్తం 3,949 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, అందులో 758 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,191 సర్పంచ్ స్థానాలకు రేపు పోలింగ్ జరగనుండగా, బరిలో 9,052 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. తిరుపతి జిల్లాలో అత్యధికంగా 269 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, అన్నమయ్య జిల్లాలో అత్యధిక స్థానాలు ఏకగ్రీవమైనట్లు అధికారులు వెల్లడించారు.అలాగే 39,832 వార్డు సభ్యుల స్థానాలకు గాను 14,727 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 25,061 స్థానాల్లో 53,678 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. పంచాయతీ పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి

మిగతాది 2లో



## ఏపీ టెన్త్ పరీక్షల ఫీజు
# రివైజ్డ్ షెడ్యూల్ విడుదల..

- డిసెంబర్ 5 వరకు ఆలస్య రుసుము లేకుండా అవకాశం
- డిసెంబర్ 18 వరకు అపరాధ రుసుముతో చెల్లించే వెసులుబాటు
- రెగ్యులర్ అభ్యర్థులకు పరీక్ష ఫీజు 125 రూపాయలు
- వివరాలు వెల్లడించిన పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి (గ్రాజ) పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో

## ఏపీ స్థానిక ఎన్నికలకు
# భారీ భద్రత..

- 46 వేల మంది పోలీసులు
- తొలి విడత పంచాయతీ, పురపాలక ఎన్నికలకు పోలీసుల భారీ బందోబస్తు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత
- నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు



ఏపీలో తొలి విడత గ్రామ పంచాయతీ, 23 పట్టణ స్థానిక సంస్థల (పురపాలక సంఘాల) ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రేపు జరగనున్న పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 46,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు

మిగతాది 2లో

# ఏపీ సొంత ఆదాయంలో 18.7 శాతం వృద్ధి

**శాఖల వారీగా ఆదాయ వివరాలు:**
వాణిజ్య పన్నులు: 18.3 శాతం వృద్ధితో రూ.5,917 కోట్ల మేర అదనపు ఆదాయం నమోదైంది. ఇందులో జీఎస్టీ ద్వారా వచ్చిన రాబడి 18.1 శాతం పెరిగి రూ.3,694 కోట్లకు చేరింది.
ఎక్సైజ్ శాఖ: స్పెషల్ మార్జిన్‌తో కలిపి రూ.20,083 కోట్ల ఆదాయం లభించింది. గతేడాదితో పోలిస్తే 19.6 శాతం వృద్ధితో రూ.3,287 కోట్లు అదనంగా సమకూరింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్లు: 16.6 శాతం వృద్ధితో మొత్తం రూ.8,020 కోట్ల రాబడి వచ్చింది.
రవాణా శాఖ: వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్ల ద్వారా 17.3 శాతం వృద్ధి నమోదై రూ.3,649 కోట్ల పన్నుల ఆదాయం సమకూరింది.
గనులు, భూగర్భ శాఖ: 13.2 శాతం వృద్ధితో రూ.2,086 కోట్లకు చేరింది.
అటవీ శాఖ: 22.3 శాతం పెరిగి రూ.22 కోట్ల ఆదాయం లభించింది. స్థానిక సంస్థలు: ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 20 వరకు పంచాయతీల పన్ను ఆదాయం రూ.238 కోట్లుగా, పట్టణ స్థానిక సంస్థల్లో రూ.2,365 కోట్లుగా నమోదైంది.
**ప్రజలపై భారం మోపాద్దు: సీఎం చంద్రబాబు**
సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలపై ఎలాంటి పన్నుల భారం మోపకుండా, కొత్తగా ఛార్జీలు పెంచకుండానే ప్రభుత్వ శాఖల్లో రాబడిని మరింత పెంచేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యవస్థల్లో లీకేజీలను అరికట్టడం, లోపాలను సరిదిద్దడం, ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకతను పెంచడం వల్లే ఆదాయంలో గణనీయమైన పురోగతి కనిపించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం స్పష్టంగా ప్రతిబింబించేలా ఆదాయ వృద్ధి కొనసాగాలని అధికారులను ఆదేశించారు.
పన్ను వసూళ్ల వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఆస్తిపన్ను వసూళ్లకు ఏఐ వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా, వాణిజ్య పన్నుల శాఖలోని నాలుగు విభాగాల్లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచే ఏఐ స్టాక్ వినియోగిస్తున్నామని.. పన్ను రిటర్నుల పరిశీలన, ఆడిట్, క్షేత్రస్థాయి తనిఖీలు, న్యాయపరమైన వ్యవహారాల పరిష్కారంలో సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# ఏపీ టెన్త్ పరీక్షల ఫీజు రివైజ్డ్ షెడ్యూల్ విడుదల..

చెల్లింపు ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో విడుదల చేసిన ఫీజు చెల్లింపు గడువులను సవరిస్తూ ప్రభుత్వ పరీక్షల విభాగం తాజాగా కొత్త రివైజ్డ్ షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. విద్యార్థులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నూతన గడువులను గమనించి ఫీజు చెల్లించాలని అధికారులు స్పష్టం చేశారు. ఫీజు చెల్లింపు రివైజ్డ్ షెడ్యూల్ జాబితా: – నవంబర్ 26 నుంచి డిసెంబర్ 5 వరకు: ఎలాంటి అపరాధ రుసుము ఉండదు – డిసెంబర్ 6 నుంచి డిసెంబర్ 9 వరకు: రూ.50 ఆలస్య రుసుము – డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 13 వరకు: రూ.200 ఆలస్య రుసుము – డిసెంబర్ 14 నుంచి డిసెంబర్ 18 వరకు: రూ.500 ఆలస్య రుసుము
**పరీక్ష ఫీజు వివరాలు:** – మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు రాసే రెగ్యులర్ అభ్యర్థులు: రూ.125 – మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు: రూ.110 – వృత్తివిద్య (వొకేషనల్) అభ్యర్థులు: అదనంగా రూ.60 – వయోపరిమితి సడలింపు కోరే అభ్యర్థులు: రూ.300 ఈ సవరించిన వివరాలను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# 201 మండలాల్లో పంచాయతీ ఎన్నికలు

పోటీపడుతున్నారు. పంచాయతీ పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి, రేపు సాయంత్రానికే ఫలితాలు వెల్లడించనున్నారు. ఫలితాల ప్రకటన ముగిసిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నికను కూడా అక్కడికక్కడే నిర్వహిస్తారు. ఎక్కడైనా అనివార్య కారణాల వల్ల రీపోల్ అవసరమైతే నవంబర్ 27న నిర్వహిస్తారు.
నగరాలు, పురపాలికల్లోనూ ఓటింగ్
గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ రేపు ఎన్నికల వేడి కనిపించనుంది. శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్లలో రేపు పోలింగ్ జరగనుంది. ఈ నాలుగు కార్పొరేషన్ల పరిధిలోని 260 వార్డుల్లో ఇప్పటికే రాజమహేంద్రవరంలో 2 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 258 వార్డులకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ఆమదాలవలస, రాజాం, పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, చింతలపూడి, గుడివాడ, తాడిగడప, పొన్నూరు, నరసరావుపేట, బాపట్ల, కందుకూరు, పొదిలి, కావలి, గూడూరు (నెల్లూరు), అల్లూరు, శ్రీకాళహస్తి, బి.కొత్తకోట వంటి 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పోలింగ్ జరగనుంది. పట్టణ సంస్థల్లోని 750 వార్డుల్లో 39 ఏకగ్రీవం కాగా, మిగిలిన 711 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి.
మొత్తం 23 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,801 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఇక్కడ సుమారు 24.98 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగుతుంది. అయితే ఈ పట్టణ సంస్థల ఓట్ల లెక్కింపును మాత్రం నవంబర్ 30న చేపట్టనున్నారు.
పటిష్ఠ బందోబస్తు.. స్థానిక సెలవు
ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం స్థానిక సెలవు ప్రకటించింది. పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు విడతల్లో జరుగుతుండగా, రెండో విడత నవంబర్ 29న, మూడో విడత డిసెంబర్ 2న నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

# అంతర్జాతీయ ఈవెంట్లకు తెలంగాణ వేదిక

ఇండియా పోటీలను అత్యంత అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రారంభ వేడుకలను హైదరాబాద్‌లోని



ఎల్బీ స్టేడియంలో, ముగింపు వేడుకలను గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ అంతటా క్రీడా వాతావరణం, క్రీడా స్ఫూర్తి ఉట్టిపడేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్టేడియంల పునరుద్ధరణ, క్రీడా ప్రాంగణాల ఆధునికీకరణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, పనులపై విజిలెన్స్ నిఘా ఉంచాలని ఆదేశించారు.
ఈ భారీ క్రీడా ఈవెంట్ ప్రారంభ, ముగింపు వేడుకల పర్యవేక్షణ బాధ్యతలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అప్పగించనున్నారు. పోటీలు హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లోనూ జరుగుతున్నందున, జిల్లాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు కేటాయించారు. హైదరాబాద్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డికి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహబూబ్‌నగర్‌కు జూపల్లి కృష్ణారావు, వరంగల్‌కు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కరీంనగర్‌కు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మంకు తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ జిల్లాకు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పర్యవేక్షకులుగా వ్యవహరించనున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సంప్రదాయ యుద్ధ కళ 'కర్రసాము' ఈ పోటీల్లో తొలిసారిగా ప్రదర్శన క్రీడగా అడుగుపెడుతుండటం విశేషం. ఈ సందర్భంగా కర్రసాము ప్రత్యేక బ్రోచర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ వేదికపై కర్రసాముకు తగిన గుర్తింపు కల్పించడం వల్ల ఈ ప్రాచీన కళకు, స్థానిక క్రీడాకారులకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు నాటికి స్టేడియాల మరమ్మతులు, మౌలిక వసతుల పనులతో పాటు 27 క్రీడలకు అవసరమైన అత్యాధునిక క్రీడా పరికరాలు సిద్ధం చేయనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోటీలు నిర్వహించే మొత్తం ప్రాంగణాల్లో ఇప్పటికే 14 స్టేడియాలలో పనులు పూర్తికాగా, మిగిలిన 6 చోట్ల నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు తెలంగాణకు చెందిన 1,334 మంది అథ్లెట్లకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 861 మంది క్రీడాకారులు, కోచ్‌లకు అవసరమైన అధునాతన స్పోర్ట్స్ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతమైన నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 203 కోట్లు వెచ్చిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 21 కోట్లు మంజూరు చేసింది. ఇందులో కేవలం స్టేడియాల ఆధునీకరణ, అంతర్జాతీయ స్థాయి పరికరాల కొనుగోలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 120 కోట్లు కేటాయించింది. భవిష్యత్తులో తెలంగాణ అంతర్జాతీయ ఈవెంట్లకు వేదిక కావాలనే దీర్ఘకాలిక వ్యూహంతో ఈ క్రీడా ప్రాంగణాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారు.

# "మేం బిచ్చగాళ్లం కాదు".. యూపీలో కాంగ్రెస్, ఎస్పీ మధ్య సీట్ల చిచ్చు

ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు తీవ్ర వివాదానికి



దారితీశాయి. చర్చలు కొలిక్కి రాకముందే ఎస్పీ ఏకపక్షంగా ఐదుగురు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. దీంతో కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము 100కు పైగా స్థానాలు అడుగుతుంటే ఎస్పీ కేవలం 26 సీట్లే ఆఫర్ చేయడంపై కాంగ్రెస్ గుర్రుగా ఉంది.
చర్చలు కొనసాగుతుండగానే పశ్చిమ యూపీకి చెందిన నాలుగు స్థానాలు సహా ఐదుగురు అభ్యర్థుల పేర్లను ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. బెహట్ నుంచి ఉమర్ అలీ, సహారన్‌పుర్ నుంచి ఆషూ మాలిక్, కైరానా నుంచి నాహిద్ హసన్, అమ్రోహా నుంచి మెహబూబ్ అలీ (వీరంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలు), ఝాన్సీలోని లలిత్‌పుర్ నుంచి జ్యోతి లోధిల పేర్లను ఖరారు చేశారు. ఇందులో సహారన్‌పుర్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ మసూద్ పరిధిలోకి వస్తుంది. ఈ నాలుగు నియోజకవర్గాల్లో ముస్లిం, దళిత ఓటర్లు అధికంగా ఉండటంతో, వీటిలో కనీసం రెండింటిని కాంగ్రెస్ ఆశించింది.ఎస్పీ ఏకపక్ష వైఖరిపై ఇమ్రాన్ మసూద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మేము బిచ్చగాళ్లం కాదు.. అఖిలేశ్ దయాదాక్షిణ్యాల కోసం ఎదురుచూడటం లేదు" అంటూ మండిపడ్డారు. చర్చలు ముగియకముందే పేర్లు ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ, తాము కూడా అదే స్థానాల్లో పోటీ చేయగలమని హెచ్చరించారు. సహారన్‌పుర్‌లో ఎస్పీకి పోటీగా అభ్యర్థిని దించే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఈ వ్యవహారాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లాలని యూపీ కాంగ్రెస్ నిర్ణయించింది.
ప్రారంభంలో కాంగ్రెస్ 181 స్థానాలు డిమాండ్ చేయగా, చర్చల్లో దాన్ని 110 సీట్లకు తగ్గించుకుంది. అయినప్పటికీ ఎస్పీ మాత్రం 26 సీట్లకు మించి ఇచ్చేది లేదని మొండికేసింది. మరోవైపు భాజపా ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్ ఎస్పీ, కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు గుప్పించారు. ఏకాభిప్రాయం అని లేఖ రాస్తూనే, కాంగ్రెస్‌ను అడగకుండా అభ్యర్థులను ప్రకటించి ఎస్పీ ఆ పార్టీని నవ్వులపాలు చేసిందని ఆయన ఎద్దేవా చేశారు.

## ఏపీ స్థానిక ఎన్నికలకు భారీ భద్రత..

# 46 వేల మంది పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

(పురపాలక సంఘాల) ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రేపు జరగనున్న పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 46,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 3,191 సర్పంచ్, 25,061 వార్డు స్థానాలకు, 23 పురపాలక సంఘాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 46,350 మంది సిబ్బందిని కేటాయించినట్లు ఎన్నికల పోలీస్ సమన్వయకర్త, ఐజీ బి. రాజకుమారి తెలిపారు. వీరిలో 16,701 మందిని పురపాలక ఎన్నికల విధులకు, మిగిలిన 29,649 మందిని గ్రామ పంచాయతీ ఎన్నికల భద్రతకు కేటాయించినట్లు ఆమె వివరించారు. జిల్లా పోలీసు బలగాలతో పాటు, 127 ప్లాటూన్ల ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) బలగాలను కూడా మోహరించారు. వీరితో పాటు రైల్వే, ఈగిల్, ఇతర విభాగాల సిబ్బంది కూడా బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని డీజీపీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిపై ముందుగానే బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరం చేసినట్లు చెప్పారు. ఈసారి ఎన్నికల పర్యవేక్షణకు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, బాడీ-వోర్న్ కెమెరాలు, 'ట్రేస్' యాప్ వంటి ఆధునిక టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నారు.

## 'మైటీడీపీ'లో 10 లక్షల సభ్యత్వాలు.. లోకేశ్ హర్షం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తకు మధ్య డిజిటల్ వారధిగా రూపొందించిన 'మైటీడీపీ' (వీమిణూ) యాప్‌లో నమోదైన కుటుంబ సభ్యుల సంఖ్య 10 లక్షలకు చేరుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మైలురాయిని చేరుకోవడంపై టీడీపీ అధికారిక ప్రకటన విడుదల చేయగా, లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యకర్త పడే ప్రతి కష్టానికీ గుర్తింపు లభించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త అభిప్రాయానికీ విలువ ఉండాలని, పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికి సముచిత అవకాశాలు దక్కాలనే లక్ష్యంతోనే 'మైటీడీపీ' యాప్‌కు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. ఈ ప్రయాణంలో భాగస్వాములైన 10 లక్షల మంది తెలుగుదేశం కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల డిజిటల్ నిర్వహణలో మైటీడీపీ యాప్ ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచిందని టీడీపీ తన ప్రకటనలో వెల్లడించింది. నారా లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ వేదిక ద్వారా సాధారణ కార్యకర్తలను గుర్తించి, వారి సేవలకు తగిన అవకాశాలు కల్పిస్తున్నట్లు పార్టీ తెలిపింది. గ్రామాల్లో, వార్డుల్లో పార్టీ కార్యక్రమాలు, ఇంటింటి ప్రచారం, సేవా కార్యక్రమాలు చేపట్టే కార్యకర్తలు తమ వివరాలను ఎప్పటికప్పుడు ఈ యాప్‌లో నమోదు చేసుకునే సదుపాయం ఉంది. యాప్‌లో నమోదయ్యే సమాచారం ఆధారంగా కార్యకర్తల పనితీరును నేరుగా పరిశీలించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు, పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీడీపీ స్పష్టం చేసింది. ఈ సాంకేతిక వేదిక ద్వారా పార్టీ అధినేత సందేశాలు, కీలక మార్గదర్శకాలు శ్రేణులకు వేగంగా చేరుతున్నాయి. అదే సమయంలో క్షేత్రస్థాయి సమస్యలు, కార్యకర్తల అభిప్రాయాలను నేరుగా పార్టీ అగ్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ యాప్ ఒక సమర్థవంతమైన సాధనంగా పనిచేస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## సినిమా ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కథాంశం, భావోద్వేగ సన్నివేశాలు, సమాజానికి ఇచ్చే స్ఫూర్తిదాయక సందేశం తనను ఎంతగానో ఆలోచింపజేశాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి తప్పక చూడాల్సిన సినిమా ఇదని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల కలలకు తల్లిదండ్రుల నమ్మకం, ప్రోత్సాహం తోడైతే సమాజం విధించే ఎలాంటి హద్దులనైనా అధిగమించవచ్చని ఈ చిత్రం చాటిచెప్పిందని అన్నారు. ఆకాశాన్ని మాత్రమే కాకుండా, అంతరిక్షాన్నే తన గమ్యంగా మార్చుకోగల సత్తా ఆడపిల్లకు ఉందని, ఆమె ఆశయాలకు రెక్కలు ఇవ్వాలే తప్ప సరిహద్దులు గీయకూడదనే గొప్ప సందేశాన్ని దర్శకుడు ఎంతో హృద్యంగా ఆవిష్కరించారని ఆమె కొనియాడారు. చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించిన దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి తమ సహజ నటనతో పాత్రలకు ప్రాణం పోశారని మంత్రి ప్రశంసించారు. మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రల్లో ఒదిగిపోయి చిత్ర విజయానికి మరింత బలాన్ని చేకూర్చారని పేర్కొన్నారు. ఇంతటి చక్కటి కథను ఎంచుకుని వెండితెరపై అద్భుతంగా తీర్చిదిద్దిన దర్శకుడు పవన్ సాధినేనికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిరంతరం విభిన్నమైన, భావోద్వేగభరిత కథలను ప్రేక్షకులకు అందిస్తున్న స్వప్న సినిమా నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్‌లతో పాటు, తెలుగు చిత్రసీమలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ మంత్రి అనిత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కిషన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభం..

# పాల్గొన్న సినీ నటుడు వెంకటేశ్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టిన 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' మూడు రోజుల అవగాహన పాదయాత్ర కాసేపటి క్రితం ఘనంగా ప్రారంభమైంది. అంబర్‌పేట మహంకాళి ఆలయ మైదానం నుంచి మొదలైన ఈ చైతన్య యాత్రలో ప్రముఖ సినీ నటుడు దగ్గుబాటి వెంకటేశ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహా పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలిరోజు ఈ పాదయాత్ర అంబర్‌పేట టీ జంక్షన్, తిలక్‌నగర్, ఫీవర్ హాస్పిటల్, విద్యానగర్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్, సీతాఫల్‌మండి, చిలకలగూడ, పద్మారావునగర్, గాంధీ ఆస్పత్రి మీదుగా ముషీరాబాద్‌లోని కాశిష్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగనుంది. పాదయాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల ఏ తండ్రీ తన కొడుకు భవిష్యత్తు నాశనమవడం చూడకూడదని, యువత భవిష్యత్తును కాపాడటం మనందరి ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వినియోగం యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సినీ నటుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. 2029 నాటికి దేశాన్ని సంపూర్ణ డ్రగ్స్ రహిత భారత్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈరోజు నుంచి 27వ తేదీ వరకు మొత్తం 30 కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ముగియనుంది.



## సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా ....

భార్గవ్ యాదవ్,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 25 నందవరం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి,టీడీపీ



బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ల ఆశీస్సులతో ముగతి గ్రామానికి తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవుకు లీలావతి మంచం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,ప్రతి కుటుంబ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డి,గుగ్గిరి నరసింహులు,ఎంపిటిసి ఈరన్న,మాజీ సర్పంచ్ బాలరాజు,చాకలి రామకృష్ణ,కడుబూరి,తులసి యాదవ్,ధనుంజయ్,సురేష్ గౌడ్,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపును సైతం గర్వంగా చెప్పుకోలేని పరిస్థితిలో నంద్యాల కూటమి ప్రభుత్వం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రలోభాలకు గురిచేసినా, ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా, ఎన్ని ఇబ్బందులు సృష్టించినా వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని నిలబడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అభినందిస్తున్నామని శిల్పా రవి పేర్కొన్నారు.

"అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా, బెదిరింపులకు భయపడకుండా ప్రజాస్వామ్య విలువల కోసం నిలబడిన మా కౌన్సిలర్లు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించారని గర్వంగా చెప్పుకుంటున్నాం. కానీ నేడు కూటమి ప్రభుత్వం సాధించిన విజయాన్ని వారు గర్వంగా చెప్పుకోగలుగుతున్నారా?" అని ప్రశ్నించారు. ఇది టీడీపీ గొప్ప విజయమని చెప్పుకోవడం కంటే, అధికారం, ప్రలోభాలు, రాజకీయ ఒత్తిళ్ల మధ్య ప్రజాస్వామ్య విలువలు ఏ స్థాయిలో పరీక్షకు గురయ్యాయో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పదవులు, అధికారాలు శాశ్వతం కావని, ప్రజల అభిమానం, కార్యకర్తల ఆత్మగౌరవం, నమ్మకమే నిజమైన రాజకీయ బలమని శిల్పా రవి స్పష్టం చేశారు.

టీడీపీ విజయం అని ప్రచారం చేసుకోవచ్చు, కానీ ఆ విజయానికి వెనుక ఉన్న వాస్తవాలను ప్రజల నుంచి దాచలేరు. ప్రలోభాలకు తలవంచని వైఎస్సార్సీపీ కౌన్సిలర్ల పోరాట స్ఫూర్తి ఎప్పటికీ గర్వకారణమే అని శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఊరు అభివృద్ధి చేస్తా ఉంగరం గుర్తుకు ఓటు వేయండి

నందవరం పల్లె వెలుగు నవంబర్ 25 నందవరం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి



ఆదేశాల మేరకు కనకవీడు గ్రామానికి తెలుగుదేశం పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కె.రఘుమూర్తి స్వామి బుధవారం ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా ఒక్కసారి గెలిపించాలని గ్రామంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తానని అలాగే మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, బీచుపల్లి, పెద్దయ్య గౌడ్ , వెంకట్ రాముడు, శివన్న ,విజయ్, ఆటో దస్తగిరి మామిడికాయల రాజు, జెసిపి దస్తగిరి, లాజరు మనోహర్ , అశోక్ కుమార్, హరి, భీమన్న, శివ ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె , నవంబర్ 25, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి కడప జిల్లా పెండ్లిమర్రి మండలం ఉలవలపల్లె గ్రామానికి చెందిన పట్టుపోగుల వెంకట రమణ, ఆయన సతీమణి మారుతి, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ 1,01,016/- చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు బుధవారం అందచేశారు.

### ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎ ఎస్ పి సుస్మిత

# ఐపీఎస్ ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్.

**● పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చెయ్యాలి. ● నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి సుస్మిత ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల తాలూకా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేపు మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి సుస్మిత ఐపీఎస్ వివిధ గ్రామాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రత ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించడం జరిగింది. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడిన ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా



ఎ ఎస్ పీ, ప్రజల భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు నంద్యాల జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు, గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# నమ్మకానికి వెన్నుపోటు ఎద్దు రవి కుటుంబం.

**● వైసీపీని నట్టేట ముంచిన ఎద్దు రోజమ్మ. ● పార్టీ అండతో రాజకీయ ఎదుగుదల. ● కీలక సమయంలో ముఖం చాటేసిన వైనం. ● ఒక్కరి గైర్హాజరీతో చేజారిన వైస్ చైర్మన్ పదవి. ● 32వ వార్డు ఓటర్లకు,పార్టీ కార్యకర్తలకు తీరని అన్యాయం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాజకీయాల్లో గెలుపోటములు సహజం..కానీ నమ్మకద్రోహం మాత్రం క్షమించరానిది. నమ్మి టికెట్ ఇస్తే గెలుపు కోసం కార్యకర్తలు చెమటోడిస్తే ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే తీరా పార్టీకి అత్యంత కీలకమైన సమయంలో అందుబాటులో లేకుండా పోవడాన్ని ఏమనాలి..?? నంద్యాల మున్సిపల్ రాజకీయాల్లో 32వ వార్డు వైసీపీ కౌన్సిలర్ ఎద్దు రోజమ్మ వ్యవహారం ఇప్పుడు ఇదే ప్రశ్నను లేవనెత్తుతోంది. ఆమె గైర్హాజరీతో వైసీపీకి దక్కాల్సిన వైస్ చైర్మన్ పదవి చేజారడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

పార్టీ కష్టకాలంలో అండగా నిలిచింది. పదవి వచ్చాక పక్కకు తప్పుకున్నారా..??

రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలోనూ వైసీపీ నాయకత్వం కార్యకర్తలకు,అభ్యర్థులకు అండగా నిలిచింది. నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతూ ఎన్నికల పోరులో ముందుకు నడిపించారు.

అధికార కూటమి ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు.

ఇలాంటి సమయంలో పార్టీ నమ్మకంతో గెలిచిన ప్రజాప్రతినిధి కీలక ఘట్టంలో గైర్హాజరు కావడం పార్టీకి తీరని రాజకీయ నష్టాన్ని మిగిల్చింది. ఎద్దు కుటుంబానికి రాజకీయంగా అండగా నిలిచింది వైసీపీనే. ఎద్దు కుటుంబానికి వైసీపీ రాజకీయంగా అవకాశాలు కల్పించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గతంలో ఎద్దు చెన్నమ్మకు,అనంతరం ఎద్దు మనోరంజనికి పార్టీ తరఫున రాజకీయ అవకాశాలు లభించాయి.

ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన ఎద్దు రోజమ్మకు 32వ వార్డు నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారు.

పార్టీ నాయకత్వం,కార్యకర్తలు ఆమె గెలుపు కోసం శ్రమించారు.

వైఎస్సార్సీపీ గుర్తుపై,శిల్పా కుటుంబంపై ఉన్న అభిమానంతో ప్రజలు ఆమెను గెలిపించారు.



ఇంతటి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ప్రజాప్రతినిధి పార్టీకి అవసరమైన సమయంలో ఎందుకు దూరంగా ఉన్నారన్నదే ఇప్పుడు చర్చనీయాంశం.

ఒక్క గైర్హాజరీ..వైసీపీకి భారీ దెబ్బ.

నవంబర్ 23న జరిగిన నంద్యాల మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. మొత్తం 52 వార్డుల్లో వైసీపీ 27,టీడీపీ 24,బీజేపీ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. వైస్ చైర్మన్ ఎన్నికలో వైసీపీకి చెందిన 32వ వార్డు కౌన్సిలర్ ఎద్దు రోజమ్మ గైర్హాజరయ్యారు.

దీంతో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.

వైసీపీ అభ్యర్థి పున్నా రాజేశ్వరికి 27 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి ఉప్పరి సుబ్రహ్మణ్యానికి 28 ఓట్లు లభించాయి. ఒక్క ఓటు తేడాతో వైస్ చైర్మన్ పదవి కూటమి ఖాతాలో చేరింది.

రోజమ్మ గైర్హాజరీ లేకపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేదనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

ప్రలోభాలకు తలొగ్గారా? సమాధానం చెప్పాల్సిందే.

రోజమ్మ గైర్హాజరీ వెనుక కారణాలేమిటి..?? పార్టీకి సమాచారం ఇచ్చారా..?? చివరి నిమిషంలో ఏమైనా రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయా..?? కూటమి నేతల నుంచి ఒత్తిళ్లు వచ్చాయా..?? ప్రలోభాలేమైనా పనిచేశాయా..?? అన్న అనుమానాలు వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమౌతున్నాయి.

రోజమ్మ తన గైర్హాజరీపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఓటర్ల నమ్మకానికి విలువ లేదా..??

32వ వార్డు ప్రజలు ఆమెకు ఓటు వేసింది వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం కాదు. తమ సమస్యల పరిష్కారం కోసం,తమకు ప్రాతినిధ్యం వహిస్తారనే నమ్మకంతో గెలిపించారు.పార్టీ కార్యకర్తలు తమ శక్తినంతా ధారపోసి విజయానికి కృషి చేశారు.అలాంటప్పుడు కీలకమైన ఎన్నికలో గైర్హాజరు కావడం ఓటర్ల విశ్వాసానికి విఘాతం కలిగించలేదా..?? పార్టీ టికెట్‌పై గెలిచిన ప్రజాప్రతినిధికి పార్టీ పట్ల కనీస బాధ్యత లేదా..?? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

శిల్పా నాయకత్వానికి వెన్నుపోటు..కార్యకర్తలకు తీరని వేదన. ప్రత్యర్థి పార్టీల రాజకీయ వ్యూహాలను ఎదుర్కొంటూ పార్టీని నిలబెట్టేందుకు శ్రమించిన నాయకత్వానికి సొంత శిబిరంలోనే ఇలాంటి పరిణామం ఎదురుకావడం బాధాకరమని వైసీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బయట రాజకీయ ప్రత్యర్థులతో పోరాడుతుంటే.. లోపల నమ్ముకున్న వారే అందుబాటులో లేకపోతే పార్టీ ఎలా ముందుకు సాగుతుందని ప్రశ్నిస్తున్నారు.

పార్టీ కల్పించిన అవకాశాలు,కార్యకర్తల శ్రమ,ప్రజలు వేసిన ఓట్లు.. ఇవన్నీ రాజకీయ బాధ్యతను గుర్తు చేయవా..?? వ్యక్తి గత నిర్ణయాలకు ప్రజల తీర్పును బలిచేయడం సమంజసమేనా..?? అన్న చర్చ నంద్యాలలో జోరందుకుంది. రోజమ్మ మౌనం వీడాలి. తన గైర్హాజరీకి కారణం ఏమిటో ఎద్దు రోజమ్మ ప్రజలకు,పార్టీ నాయకత్వానికి వివరించాలి.

అనివార్య పరిస్థితుల వల్ల హాజరుకాలేకపోయారా..?? లేక రాజకీయంగా మరేదైనా పరిణామం చోటుచేసుకుందా..?? అన్నది స్పష్టం చేయాలి.

నమ్మి గెలిపించిన 32వ వార్డు ప్రజలకు సమాధానం చెప్పాలి.

ఈ వ్యవహారంపై వైసీపీ నాయకత్వం కూడా సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

గెలిపించిన ప్రజల నమ్మకం. టికెట్ ఇచ్చిన పార్టీ విశ్వాసం. శ్రమించిన కార్యకర్తల కష్టం. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

## పాతపాడు మేజర్ గ్రామ పంచాయతీలో విస్తృతంగా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి అపర్ణ రెడ్డి ప్రచారం...

బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు సందర్భంగా ఆమె మాట్లాడుతూ



బనగానపల్లె మండలంలోని పాతపాడు మేజర్ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి గ్రామ టిడిపి యువ నాయకుడు శంకేశ్వర రెడ్డి సతీమణి భూమిరెడ్డి అపర్ణ రెడ్డి బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చాను, మీ ఓటుతో అఖండ ఆశీస్సులతో నన్ను దీవిస్తే మన గ్రామపంచాయతీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూమిరెడ్డి అపర్ణ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి తరుపున కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీలో ఉన్న భూమిరెడ్డి అపర్ణ రెడ్డి గత కొన్ని రోజులుగా వార్డులో ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ కలుపుతూ ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున మంగళహారతులతో సాదర ఆత్మీయ ప్రచారం చేశారు. వార్డులో కూటమి ప్రచారం నిర్వహించిన అనంతరం ఆమె మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో పాతపాడు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి విశేషమైన కృషి చేయూత స్వర్ణ గ్రామపంచాయతీ గా తయారు చేస్తూ వార్డు ప్రజల సంపూర్ణ సహకారం అందించి మీ అఖండమైన మెజారిటీ తో ఆశీర్వదిస్తారని చెప్పారు. పాతపాడు గ్రామాన్ని రెండున్నర సంవత్సరాల కాలంలో ఇంత అభివృద్ధి జరిగితే మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఇంకా ఏత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. అలాగే అభ్యర్థికి సమకూర్చిన కత్తెర గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో భారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివా ఆల్ఫా ఈ వి బైక్‌లు కొనుగోలు చేసి పర్యావరణం, శబ్ద కాలుష్యాన్ని నివారించండి.

**నంద్యాల తాలూకా సీ ఐ ఈశ్వరయ్య.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. వివా ఆల్ఫా ఈ వి ఆల్ఫా ఈ వి బైక్ షో రూమ్ ను నంద్యాల తాలూకా సీ ఐ ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ



మోటారు బైక్ లు కొనుగోలు చేసి పర్యావరణం, శబ్ద కాలుష్యాన్ని నివారణకు కృషి చేయాలని నంద్యాల తాలూకా సీ ఐ ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు.బుధవారం నంద్యాల నూనెపల్లె-రైతునగరం రోడ్డులోని శ్రీ చక్ర సూపర్ మార్కెట్ ప్రక్కన ప్రొప్రైటర్ కుందూరు. మాధవరెడ్డి వి వా సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనదారులు మారాలని, పట్టణాల్లో వాహనాల పొగ, శబ్దం కాలుష్యం వల్ల అనేక వినికిడి, శర్మ,, బిపి, గుండె సంబందించిన రోగాలు ఏర్పడుతున్నాయని, భవిష్యత్ తరాల కోసం శబ్ద, పర్యావరణ కాలుష్యంను నివారణ చేయాల్చిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. మార్కెట్ లో అనేక కంపెనీలు ఈ వి బైక్స్ ను ప్రమోట్ చేస్తున్నాయని, ఆల్ఫా ఈ వి బైక్స్ ను కూడా మార్కెట్ లోకి విడుదల చేయడం, నంద్యాల నూనెపల్లి లో ఆల్ఫా ఈ వి బైక్ షోరూం నూతనంగా ఏర్పడడం మంచి పరిణామం అన్నారు. వివా ఆల్ఫా ఈ వి బైక్ షోరూం అధినేత కుందూరు. మాధవరెడ్డి, రామకృష్ణలు మాట్లాడుతూ మా ఆల్ఫా ఈ వి బైక్ నాణ్యత ప్రమాణాలతో కూడినదని, 12 వాహనాలు మార్కెటింగ్ చేసిన వారికి ఒక బైక్ ఉచితంగా ఇవ్వడం ఆఫర్ గా పెట్టామన్నారు. వివా ఆల్ఫా ఈ వి బైక్స్ అమ్మకాలు, సేవలు మా షోరూం లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్య తో పాటు ఎస్. ఐ. గంగయ్య యాదవ్, ఎస్. ఐ సురేష్, ఎస్. ఐ జఫ్రుల్లా, హెడ్ కానిస్టేబుల్ చెన్నమ్మ, వివా ఆల్ఫా ఈ వి బైక్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్, మార్కెటింగ్ మేనేజర్ ఉసెన్, సీనియర్ ఈ వి బైక్ మెకానిక్ మణి తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల మండలంలో 7 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల పోటీ.

**-మిగిలిన 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం!**

కొలిమిగుండ్ల, నవంబర్ 25 (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్: మండల కేంద్రమైన కొలిమిగుండ్ల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. మండల పరిధిలోని మొత్తం 23 గ్రామ పంచాయతీలకు గాను 7 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవుల కోసం పోటీ నెలకొనగా, మిగిలిన 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు స్థానికంగా సమాచారం.


పోటీకి సిద్ధమైన గ్రామపంచాయతీలు ఇవాళ నుంచి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టడం ప్రజల ఇండ్ల వద్దకు చేరి వారి యొక్క గుర్తులు ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నారు.

**సర్పంచ్ పదవుల కోసం పోటీ జరగనున్న గ్రామ పంచాయతీలు:**

1. కొలిమిగుండ్ల 2. కల్వటాల 3. తిమ్మనాయునిపేట 4. ఎర్రగుడి 5. తుమ్మలపెంట 6. పెట్నికోట 7. తొళ్లమడుగు (ఉమయపల్లి) మిగిలిన 16 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నికలు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మండలవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పోటీ జరిగే ఏడు గ్రామాల్లో అభ్యర్థులు తమ విజయమే లక్ష్యంగా ప్రచారానికి,సిద్ధమవుతున్నారు. మరోవైపు ఏకగ్రీవమైన గ్రామాల్లో నూతన సర్పంచుల ఎంపికతో గ్రామాభివృద్ధిపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.మండలంలోని ఏడు గ్రామాల్లో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారగా, మిగిలిన గ్రామాల్లో ఏకగ్రీవ ఎంపికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు.

- **8 మండలాల్లో 107 గ్రామపంచాయతీలు, 975 వార్డులకు ఎన్నికలు.**
- **183 పోలింగ్ కేంద్రాల పరిధిలో 773 పోలింగ్ గదుల ఏర్పాటు.**
- **సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 8 మండలాల పరిధిలో 107 గ్రామపంచాయతీల్లో 975 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం మొత్తం 183 పోలింగ్ కేంద్రాల లొకేషన్ల పరిధిలో 773 పోలింగ్ గదులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

**మండలాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల వివరాలు**

ఆళ్లగడ్డ: 14 గ్రామపంచాయతీలు, 127 వార్డులు, 24 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 2, అత్యంత సమస్యాత్మక – 6.

చాగలమర్రి: 15 గ్రామపంచాయతీలు, 142 వార్డులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 2, అత్యంత సమస్యాత్మక – 3.

దొర్నిపాడు: 5 గ్రామపంచాయతీలు, 41 వార్డులు, 10 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 1. రుద్రవరం: 20 గ్రామపంచాయతీలు, 188 వార్డులు, 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 10, అత్యంత సమస్యాత్మక – 5.

శిరివెళ్ల: 13 గ్రామపంచాయతీలు, 127 వార్డులు, 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 4 , అత్యంత సమస్యాత్మక – 4.

ఉయ్యాలవాడ: 10 గ్రామపంచాయతీలు, 74 వార్డులు, 14 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 3.

నంద్యాల: 17 గ్రామపంచాయతీలు, 158 వార్డులు, 33 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 6, అత్యంత సమస్యాత్మక – 5.

గోస్పాడు: 13 గ్రామపంచాయతీలు, 118 వార్డులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక – 1, అత్యంత సమస్యాత్మక – 3.

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు, నిరంతర పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అధికారులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## నంద్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పంచాయతీ

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

**పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో



నవంబర్ 26న జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రుద్రవరం మండలంలోని 20 గ్రామపంచాయతీలు, సిరివెళ్ల మండలంలోని 13 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ఆయా మండలాల్లోని వివిధ పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సంబంధిత అధికారులతో మాట్లాడి భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియను ఎన్నికల ప్రవర్తనా నియమావళికి పూర్తిగా లోబడి, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు సంబంధం అధికారులు పాల్గొన్నారు.



## బెలుమ్ సింగారం ఉపసర్పంచ్‌గా దొన్నపాటి భాస్కర్ రెడ్డి ఎన్నిక

**-మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో పదవి దక్కించుకున్న టీడీపీ నాయకుడు దొన్నపాటి శంకర్ రెడ్డి తండ్రి**

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ :- కొలిమిగుండ్ల మండలం బెలూమ్ సింగారం



గ్రామ ఉపసర్పంచ్‌గా టీడీపీ నాయకుడు దొన్నపాటి శంకర్ రెడ్డి తండ్రి దొన్నపాటి భాస్కర్ రెడ్డిఎన్నికయ్యారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో ఈ అవకాశం లభించడంతో గ్రామంలో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా దొన్నపాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఉపసర్పంచ్‌గా అవకాశం కల్పించడంలో సహకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం

## రచ్చబండలకాడఓటింగ్ పైచర్చలు

దొర్నిపాడు నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ మండలంలో గల ఐదు గ్రామ పంచాయతీలకు గురువారం జరిగే ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం తో ముగిసింది, రేపు జరిగే ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలి, ఎవరు గెలుస్తారు ,గ్రామాలను ఎవరు అభివృద్ధి చేస్తారు, అని గ్రామ ప్రజలు రచ్చబండల కాడ చర్చలు చేసుకుంటున్నారు, ఏది ఏమైనా గెలిచేది ఒకరే కదా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు పోటీ జరిగే ఐదు గ్రామాలు కిష్టిపాడు, గుండుపాపల బురారెడ్డి పల్లె ,కొండాపురం అర్జాపురం ,గ్రామాల లో వైసిపి టిడిపి అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది, అయితే బురారెడ్డి పల్లెగ్రామంలో మాత్రం టిడిపి అభ్యర్థుల టిడిపి అభ్యర్థుల మధ్యనే పోటీ కొనసాగుతుంది ఒకరికి ఎమ్మెల్యే బలపరచగా మరొకరు టిడిపి రెబల్ అభ్యర్థిగాపోటీలో ఉన్నారు. వీరి మధ్య రాజికుదిరి ఎన్నిక ఏకపక్షం అవుతున్నట్లు సమాచారం, ఏదేమైనా పోటీలో ఉన్న అభ్యర్థుల తలరాతలు గురువారం సాయంత్రం కల్లా తేలిపోతాయని చెప్పవచ్చు ఇప్పటికే పోలింగ్ సిబ్బంది ఎన్నికల జరుగుతున్న గ్రామాలకు వెళ్లారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై వరప్రసాద్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు



## వివాహ కార్యక్రమం నకు హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 24,పల్లెవెలుగు కర్నూలు పట్టణం ఎమ్. ఆర్. సి.కన్వెన్షన్ హాల్ నందు అడిషనల్ ఎస్. పి.ముత్యాల నాగభూషణం కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి..


# కంపమల్ల సర్పంచిగా సూరా సుస్మితారెడ్డి.



బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలోని కంపమల గ్రామం పంచాయతి సర్పంచిగా సూరా సుస్మితారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 24 మంగ్లవారం నామినేషన్ల విత్ డ్రా పూర్తికావడంతో సూరా సుస్మితారెడ్డి సర్పంచి గా ఎన్నికల అధికారులు ప్రకటించారు సర్పంచి స్తానానికి సూరా సుస్మితారెడ్డి వైసీపీ మద్దతుతో సోముల వనజారెడ్డి నామినేషన్ల దాఖలాలు చేశారు ఈనెల 24 న సోముల వనజారెడ్డి నామినేషన్ల సక్రమంగా లేక పోవడంతో అధికారులు తిరస్కరించారు అందుకు గాను సూరా సుస్మితారెడ్డిని సర్పంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ పంచాయితీ లోని 10 వార్డు ఉండగా 10వార్డ్ల సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వివాహ కార్యక్రమం నకు హాజరయి వధూవరులను

## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు కర్నూలు పట్టణం పుష్పరాజు ఫంక్షన్ హాల్ నందు కర్నూలు పట్టణానికి చెందిన బూసా వెంకట రామిరెడ్డి గారి కుమారుడు వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గ

## శ్రీ మారు నీళ్ళ చెలిమే దేవస్థానం దర్శించుకున్న

### బనగానపల్లె రూరల్ సి ఐ మంజునాథ రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు మండలం లోని యాగంటి సమీపంలో వున్న శ్రీ



మారు నీళ్ల చెలిమే దేవస్థానం కు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా బనగానపల్లె రూలర్ సీఐ మంజునాథ రెడ్డి దేవస్థానమును విచ్చేసి స్వామివార్లను కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగినది అనంతరం మారు నీళ్ల చెలిమే దేవస్థానం ట్రస్టు డెవలప్మెంట్ చైర్మన్ నిర్వాహకులు రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు అందచేయడం జరిగినది

## బండి ఆత్మకూరులో టిడిపి అభ్యర్థి మహమ్మద్ ప్రచారం


బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 25: బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ సర్పంచ్



పదవికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ మహమ్మద్ బుధవారం బండి ఆత్మకూరులో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మండల తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, పల్లె మధుసూదన్ రెడ్డి, ఆబిద్, నాగేశ్వరావు, కొత్తూరయ్య, తదితరులతో కలసి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మఠంపేట, పెద్ద దేవాలయం, కొత్త కొట్టాల కాలనీ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి మహమ్మద్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.

## బనగానపల్లె మండలంలో 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

బనగానపల్లె, నవంబర్ 25, పల్లెవెలుగు బనగానపల్లె మండలం లో 24



గ్రామపంచాయతీలలో 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో నాగరాజు బుధవారం తెలిపారు. బనగానపల్లె మండలంలో 24 గ్రామపంచాయతీలలో 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని మరో 12 గ్రామపంచాయతీలకు ఈనెల 29వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు 29 మంది అభ్యర్థుల పోటీ ఉన్నట్లు తెలిపారు. బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బి.సి.ఇందిర రెడ్డి,పలుకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా వడ్డె చల్లా మద్దిలేటి,యాగంటిపల్లె సర్పంచుగా బండి వరలక్ష్మి దేవి,నందవరం సర్పంచుగా పాణ్యం సువర్ణమ్మ,కైప సర్పంచ్ గా ఎం రామ మోహన్ రెడ్డి,నందివర్గం సర్పంచుగా గాండ్ల రాజేశ్వరి,యనకండ్ల సర్పంచుగా బొబ్బల భారతి,రామతీర్థం సర్పంచుగా తలారి లక్ష్మీదేవి,అప్పలాపురం సర్పంచ్ గా పసుపుల ప్రసాద్,బీరవోలు సర్పంచుగా పార్శపు నాగ సుధాకర్ ,మిట్టపల్లె సర్పంచ్ గా మల్లెల లావణ్య, రామ కృష్ణాపురం సర్పంచుగా పిడతల కళావతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో తెలిపారు.

# బండి ఆత్మకూరులో రసవత్తర రాజకీయాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 25: సర్పంచ్ పదవికి సంబంధించి ఎన్నికల ప్రచారానికి తెరలేచింది. గ్రామంలో ప్రస్తుతం రసవత్తర







రాజకీయాలు సాగుతున్నాయి. సర్పంచి పదవికి సంబంధించి ప్రధానంగా ప్రస్తుతం నలుగురు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. పార్టీలకు అతీతంగా ఈ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ, వైసిపి, తెలుగుదేశం పార్టీల పేరుతో అభ్యర్థులు ప్రచారంలో దిగుతున్నారు. వైసీపీ పార్టీ తరపున పోటీ చేస్తున్న దూదేకుల గోకారి రాజకీయంలో ఓనమాలు నేర్చుకోకపోయినప్పటికీ, ఆ పార్టీ నాయకుల అండదండలతో ఎన్నికలలోకి దిగుతున్నారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న మహమ్మద్ కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉన్నప్పటికీ, ఆ పార్టీ నాయకుల అన్నదండలతోనే రాజకీయ ఆరంగ గ్రేట్రం చేస్తున్నారు. బుధవారం ఉదయం నుండి గ్రామంలో వార్డు సభ్యులతో కలిసి మహమ్మద్ ప్రచారం చేస్తున్నారు. వీరితోపాటు మరో ఇద్దరు సామాజిక కార్యకర్తలు సంఘ సేవకులుగా గ్రామంలో గుర్తింపు పొందిన యువకులు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన ఇలియాస్ 2021 సంవత్సరంలో శాసనసభ్యులు ఎన్నికలు జరిగినప్పుడు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించారు. ప్రజలకు సంబంధించి 80 సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. వీటిలో చాలా సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయి. తనను సర్పంచ్ అభ్యర్థిగా గంప గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, కేవలం ఒక రూపాయి జీతంతోనే పనిచేస్తానంటూ, మహిళలతో పాటు కుటుంబ సభ్యులతో ప్రచారంలో మునిగితేలుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన కుద్దూస్ ఖాన్ ఫేస్బుక్ స్టార్ గా గుర్తింపు పొందారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తాను ముందంజలో ఉంటాను అంటూ, 11 హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారు. తనతో పాటు తన సహచరులైన యూట్యూబర్లు, కొరియోగ్రాఫర్ల మద్దతు కూ డబెట్టుకొని, వారందరిని గ్రామానికి రప్పించి ప్రచారం చేసుకోవాలని ఉవిల్లూరు తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామంలో నలుగురు వ్యక్తులు ఎన్నికల ప్రచారంలో గ్రామంలో తిరుగుతూ ఉండటంతో రాజకీయంతోపాటు సందడి వాతావరణం నెలకొని ఉంది. దీనికి తోడు గ్రామంలోని 14 వార్డులకు సంబంధించిన అభ్యర్థులు కూడా ఎన్నికల కురుక్షేత్రంలోకి కాలు మోపుతున్నారు. అభ్యర్థులకు మద్దతుగా, వారి కుటుంబీకులు, సన్నిహితులు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రతి సందులోనూ, వీధులలోనూ రాజకీయ వాతావరణం వేడెక్కుతూ ఉంది. ప్రధానంగా వార్డులలో పోటీ చేస్తున్న వ్యక్తులు అందరి పట్ల సాన్నిహిత్యంగా మెలుగుతూ ఉండటంతో ఓటర్ మహాశయులు ఎవరికి ఓటు వెయ్యాలబ్బా! అంటూ మదన పడుతున్నారు. మరి కొంతమంది నాయకులు, వ్యక్తిగత ద్వేషాలను మనసులో పెట్టుకొని, వైసీపీ వారైతే టిడిపికి, టిడిపి వారైతే వైసిపి ఓటు వేయాలని లోలోపలే రాజకీయ కుయుక్తులు పన్నుతున్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వ్యక్తులు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో, ప్రధాన పార్టీలకు చెందిన నాయకుల పై ఆధారపడి ప్రచారం చేసుకుంటున్నారు. మిగతా ఇరువురు అభ్యర్థులు మాత్రం స్వతంత్రంగా ఎన్నికల రంగంలోకి దిగి, తమ సత్తాను చాటుకోవాలని ఆశించి, తమకు ఒక అవకాశం కల్పించి తీరాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో బలహీన వర్గాల వారు, మైనార్టీ వర్గాలకు చెందిన వారి ఓట్లు అధికంగా ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ప్రత్యేకంగా వారి పైనే దృష్టి సారించి ఎన్నికల ప్రచారంలో మునిగితేలుతున్నారు.

# బనగానపల్లె సర్పంచ్‌గా డిక్లరేషన్ అందుకున్న బీసీ ఇందిరా రెడ్డి

### ఉప సర్పంచ్ గా టంగుటూరి శీనయ్య ఎన్నిక

బనగానపల్లె, నవంబర్ 25, పల్లెవెలుగు బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా






ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి అధికారికంగా డిక్లరేషన్ పత్రాన్ని అందుకున్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాషిణి డిక్లరేషన్ పత్రాన్ని బిసి ఇందిరా రెడ్డికి అందజేశారు. పంచాయతీ పరిధిలో ఏకగ్రీవంగా ఎన్నికైన 20 మంది వార్డు సభ్యులకు కూడా డిక్లరేషన్ పత్రాలను అందించారు. వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌గా టంగుటూరి శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె గ్రామపంచాయతీని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు గతంలోపర్యావరణ పరిరక్షణ కోసం, నుంచి పేదల సంక్షేమం కొరకు కృషి చేశానని తెలిపారు గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. వ్యక్తిగత చొరవతో సామాజిక బాధ్యతగా చేపట్టిన సేవా కార్యక్రమాలను చేశానని తెలిపారు. సర్పంచుగా తనకు బాధ్యత పెరిగిందని గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ ఈవో మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి

మహానంది, పల్లె వెలుగు సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని వైయస్సార్సీపీ నేత,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా



మధుసూదన్ రెడ్డి కోరారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వైసిపి సర్పంచ్ అభ్యర్థి షేక్ కరిష్మా కు బుట్ట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వైసిపి సర్పంచ్ అభ్యర్థితో పాటు, వార్డు సభ్యులను తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ సంక్షేమానికి కృషి

మహానంది, పల్లె వెలుగు ప్రతి కుటుంబ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని



గాజులపల్లె తెలుగుదేశం పార్టీ నేత, గోపవరం సింగిల్ విండో చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి శీలం గంగాదేవికి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.సర్పంచ్ అభ్యర్థితో పాటు, వార్డు సభ్యులను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు రవి స్వామి, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రాజశేఖర్ నాయక్, కార్యకర్తలు తదితరులు

# గ్రామ అభివృద్ధికి కృషి: చైర్మన్

మహానంది, పల్లె వెలుగు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నులక చందనం అంజనమ్మతో



కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంచం, వార్డు సభ్యుల గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ మౌలిక సదుపాయాల కల్పనకు, సంక్షేమానికి కృషి చేస్తానని మంచం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు

# ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.



**● ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ● మిషన్ మార్చ్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలి. ● సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధులను సకాలంలో పూర్తిస్థాయిలో వినియోగించాలి. ● విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు బోధనాభ్యసన ప్రక్రియను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, గణిత సామర్థ్యాలను పెంపొందించే ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మిషన్ మార్చ్, సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయుల హాజరు జూన్‌లో 99.12 శాతం, జూలైలో 99.34 శాతం, ఆగస్టులో 99.61 శాతంగా నమోదైందని, అయితే సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో హాజరు శాతం తగ్గుముఖం పట్టడంపై ఆరా తీశారు. హాజరు తగ్గడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును కూడా ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు.

**మిషన్ మార్చ్ - ప్రత్యేక కార్యాచరణ**

మిషన్ మార్చ్ అమలును అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ప్రతి పాఠశాలలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు, విద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బేస్‌లైన్, ఎండ్‌లైన్ పరీక్షల ద్వారా అంచనా వేసి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలన్నారు. రానున్న 2027 పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఇప్పటి నుంచే పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించాలన్నారు. గత సంవత్సరం ఫలితాలను విశ్లేషించి, 15 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలు, సబ్జెక్టుల వారీగా వెనుకబాటుతనాన్ని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.



**ఎల్ ఈ ఏ పి యాప్, డిజిటల్ నమోదు**

విద్యార్థులు, తల్లిదండ్రుల ద్వారా లీప్ (ఎల్ ఈ ఏ పి) యాప్ డౌన్‌లోడ్ల శాతాన్ని పెంచాలని, ముఖ్యంగా తల్లిదండ్రుల డౌన్‌లోడ్లు ప్రస్తుతం 47 శాతంగా ఉండటంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సంబంధిత సమాచారాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేసి, డేటా అప్‌డేట్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సమగ్ర శిక్ష కింద విడుదలైన రూ.24.13 కోట్లలో 87 శాతం నిధులు ఖర్చు చేసినట్లు అధికారులు వివరించగా, మిగిలిన నిధులతో చేపట్టాల్సిన పనులను ఈ వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు, 183 ల్యాబ్‌లకు కేటాయించిన నిధుల వినియోగాన్ని సమీక్షిస్తూ, మిగిలిన నిధులను కూడా నిబంధనల ప్రకారం సద్వినియోగం చేయాలన్నారు. ప్రతి పనికి సంబంధించిన పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొత్తగా మంజూరైన ఆరు ఆటిజం కేంద్రాలను అవసరమైన భవనాలు, సెన్సరీ రూములు, ఇతర సదుపాయాలతో త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్టులను అవసరాలకు అనుగుణంగా నియమించి, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**పీఎం జన్‌మన్ హాస్టళ్ల నిర్మాణం:**

కొట్టాలచెరువు, వెలుగోడు, బైర్లూటి గూడెం ప్రాంతాల్లో నిర్మిస్తున్న మూడు హాస్టళ్ల పనులను సమీక్షిస్తూ హాస్టళ్లకు విద్యుత్ సదుపాయాల కల్పనను త్వరితగతిన పూర్తి చేసి, అనంతరం గిరిజన సంక్షేమ శాఖకు అప్పగించే ప్రక్రియను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో బాలికల మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, తరగతి గదులు, ఆటస్థలాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మరమ్మతులు అవసరమైన భవనాలను గుర్తించి, అసురక్షిత భవనాలపై పునఃపరిశీలన నిర్వహించి తగిన ధ్రువీకరణలు సమర్పించాలని సూచించారు. పాఠశాలల స్టార్ రేటింగ్, ఆటస్థలాల వివరాలు, పదో తరగతి సగటు మార్కులు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత పోర్టళ్లలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలకు మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాలన్నారు. విద్యాశాఖకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, నిర్ణీత గడువులోగా పురోగతి సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, నంద్యాల, డోన్ డిప్యూటీ డీఈఓలు శంకర్ ప్రసాద్, వెంకటరాముడు, సమగ్ర శిక్ష ఈఈ మురళీధర్ రెడ్డి, ఎఫ్ఏఓ శ్రీనివాస్, సంబంధిత ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 900 మందిచే పటిష్ట భద్రత ఏర్పాట్లు.

**● 8 మండలాల్లో 107 గ్రామపంచాయతీలు,183 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు. ● సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 8 మండలాల పరిధిలో 107 గ్రామపంచాయతీల్లో 975 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం మొత్తం 183 పోలింగ్ కేంద్రాల లొకేషన్ల పరిధిలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సుమారు 900 మంది అధికారులు మరియు సిబ్బందిచే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీరిలో ఎస్పీ 1, డి.ఎస్.పి -2, సిఐ లు- 20, ఎస్ ఐ లు-30, ఏపీఎస్పీ సుమారు 100 మంది, వీరితోపాటు స్పెషల్ పార్టీ బృందాలు, రిజర్వు బలగాలు ఉన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.



**మండలాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల వివరాలు**

ఆళ్లగడ్డ: 14 గ్రామపంచాయతీలు, 127 వార్డులు, 24 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 2, అత్యంత సమస్యాత్మక - 6.

చాగలమర్రి: 15 గ్రామపంచాయతీలు, 142 వార్డులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 2, అత్యంత సమస్యాత్మక - 3.

దొర్నిపాడు: 5 గ్రామపంచాయతీలు, 41 వార్డులు, 10 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 1. రుద్రవరం: 20 గ్రామపంచాయతీలు, 188 వార్డులు, 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 10, అత్యంత సమస్యాత్మక - 5.

శిరివెళ్ల: 13 గ్రామపంచాయతీలు, 127 వార్డులు, 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 4 , అత్యంత సమస్యాత్మక - 4. ఉయ్యాలవాడ: 10 గ్రామపంచాయతీలు, 74 వార్డులు, 14 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 3.

నంద్యాల: 17 గ్రామపంచాయతీలు, 158 వార్డులు, 33 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 6, అత్యంత సమస్యాత్మక - 5.

గోస్పాడు: 13 గ్రామపంచాయతీలు, 118 వార్డులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్లు. సమస్యాత్మక - 1, అత్యంత సమస్యాత్మక - 3.

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఆయా ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

## నన్నూరు 10వ వార్డు

## మెంబర్‌గా ఎస్. మధుసూదన్ ఏకగ్రీవ ఎన్నిక

**అభినందించిన సిపిఎం మండల కార్యదర్శి బి. నాగన్న**

పల్లె వెలుగు ( ఓర్వకల్లు ) : నన్నూరు గ్రామ పంచాయతీ 10వ వార్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు ఎస్.



మధుసూదన్ను ఆ పార్టీ మండల కార్యదర్శి బి. నాగన్న మరియు నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బి. నాగన్న మాట్లాడుతూ.. నన్నూరు గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తోందని అన్నారు. ఆ ప్రజా పోరాటాలను గుర్తించిన గ్రామస్థులు సిపిఎం అభ్యర్థి మధుసూదన్‌కు ఏకగ్రీవంగా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. 10వ వార్డు ఏకగ్రీవం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, పార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మండల వ్యాప్తంగా సిపిఎం బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్ ఎస్. మధుసూదన్ మాట్లాడుతూ.. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో 10వ వార్డుతో పాటు నన్నూరు గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజల పక్షాన నిలబడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు మాసుం భాషా, బొజ్జన్న, రాము, హరికుమార్, స్వాములు, బషీర్, చిన్న మధు, నారాయణ, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి ఆశీర్వదించండి

మహానంది, పల్లె వెలుగు మీ ఇంటి ఆడబిడ్డగా మీ ఆర్ఎస్ గాజులపల్లె మజారా గ్రామమైన ఎంసి



ముందుకు వస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఉత్తూరి నాగలక్ష్మి ని మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆర్ఎస్ గాజులపల్లె కూటమి నేతలు నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం ఫారంలో సర్పంచ్ అభ్యర్థి ఉత్తూరి నాగలక్ష్మితో కలిసి మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో నాగలక్ష్మి ని సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అన్నారు.మీ సమస్యలను నా సమస్యలుగా భావించి, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానన్నారు.మంచం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి మీ ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు.



## వివాహ ముహూర్త కార్యక్రమం నకు హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల.మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన కీ. శే. జిర్రా ఓబుల రాయుడు యాదవ్ కుమార్తె వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,నాగిశెట్టి పల్లె ఈశ్వరయ్య,ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, మదనంతపురం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల విజయాలను అభినందించిన బీసీ రాజా రెడ్డి

**ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి ఎంపికల్లో జెన్ అకాడమీకి రెండు రజత పతకాలు**

బనగానపల్లె, నవంబర్ 25,పల్లెవెలుగు బనగానపల్లె మాజీ సర్పంచ్, అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజా రెడ్డి ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి ఎంపికల్లో



రెండు రజత పతకాలు సాధించిన జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఎంపికల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఇతర విద్యార్థులను, కోచ్ ఎమ్.అనిల్ కుమార్ ని సైతం ప్రశంసించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి ఎంపికల్లో అండర్-14 విభాగంలో డి . శ్రీ దీత్య (-42 కేజీలు), ఎన్ సాయి రితేష్ (+60 కేజీలు) రజత పతకాలు సాధించారు. అండర్-17 విభాగంలో ఈ . తారక్ రామ్ గౌడ్ (-62 కేజీలు), కె . శ్రీనివాస కార్తిక్ (-70 కేజీలు) ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బీసీ . రాజా రెడ్డి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి విజయాలను అభినందించడం పట్ల జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సెన్సై డి.కళ్యాణ్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మంచం గుర్తుకు ఓటు వేయండి గ్రామ అభివృద్ధి చేస్తా....

**సర్పంచ్ అభ్యర్థి సారాయి ఈరన్న....**

నందవరం పల్లె వెలుగు నవంబర్ 25 నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామానికి వైఎస్ఆర్సిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సారాయి ఈరన్న వైసిపి రాష్ట్ర




మేధావులు ఫోరమ్ కార్యదర్శి కె ,ఆర్ లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధువారం ఇంటింటికి తిరుగుతూ మంచం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా ఒక్కసారి గెలిపించాలని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి మంచం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భాస్కర్ రెడ్డి శివన్న వెంకట్రాముడు ,చంద్రబాబు నాయుడు, అడవి రాముడు , విజయ్, వీరేష్ ,బాలకృష్ణ, మోష నాగరాజు, స్వామిదాసు, బడెప్ప, ఆనందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించి ఉత్తమ వైద్యులుగా ఎదగాలి

**రాజమహేంద్రవరం వైద్య కళాశాలలో ఈజ్ వర్క్‌షాప్..కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు**

రాజమహేంద్రవరం, నవంబర్ 25 వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆందోళన,






అలసటను ముందుగానే గుర్తించి తగిన సహాయం అందించే లక్ష్యంతో బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈజ్ (విద్య ద్వారా విద్యార్థుల భావోద్వేగ అంచనా) వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్య విద్యార్థులు ముందుగా తమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈజ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ తేజావతి మాట్లాడుతూ విద్యార్థుల భావోద్వేగ సమస్యలకు సంబంధించిన ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించి సరైన సహాయక వ్యవస్థతో అనుసంధానం చేయడమే తమ లక్ష్యమని వివరించారు. సైకాలజిస్ట్ డాక్టర్ గిరీష్ జైన్ మాట్లాడుతూ పరీక్షల ఒత్తిడి, కుంగుబాటును అధిగమించే విధానాలపై శిక్షణ ఇస్తూ, తోటి విద్యార్థుల సమస్యలను సానుభూతితో వినే పీర్ మెంటార్‌షిప్, పీర్ సపోర్ట్ గ్రూప్స్ ప్రాముఖ్యతను తెలిపారు. సమన్వయకర్త, సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులు నిర్భయంగా సమస్యలు చెప్పుకునే స్నేహపూర్వక వాతావరణం అవసరమన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వి.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఆరోగ్యం సంస్థ, కుటుంబం, సమాజం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యులు డాక్టర్ రామారెడ్డి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ చాందిని, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ శ్రీదేవి ప్రసంగిస్తూ సమయ నిర్వహణ, సానుకూల ఆలోచన, నిపుణుల సహాయం పొందడంపై అవగాహన కల్పించారు. వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

# ఏ కోడూరులో వెన్నుపోటు రాజకీయాలు

### టిడిపి నుండి వైసీపీలోకి జంప్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 25: బండి టిడిపికి, ఐదు వార్డులు వైసీపీ తరఫున





ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఒక వార్డుకు సంబంధించి ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. సర్పంచ్ పదవికి సంబంధించి రెండున్నర సంవత్సరాల పాటు పని చేయాలని ఒక అగ్రిమెంట్ కూడా రాసుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఇంతలోనే టిడిపి నాయకులు శిల్పా సమక్షంలో వైసీపీలోకి చేరిపోవడంతో వెన్నుపోటు రాజకీయాలకు తెర

ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో వెన్నుపోటు రాజకీయాలకు తెరలేచింది. ఏళ్ల తరబడి నుండి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనుచరులుగా ఉన్న పలువురు నాయకులు బుధవారం నంద్యాలలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో ఏ కోడూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి శిల్పా చక్రపాణి రెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు వడ్డు వెంకటరెడ్డి, రెండు రోజుల క్రితమే టిడిపి తరఫున ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా ప్రకటించారు. గ్రామానికి సంబంధించి 12 వార్డులలో ఏడు వార్డులు లేసిందని పరిశీలకు భావిస్తున్నారు. చాలా సంవత్సరాల నుండి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి వీర విధేయుడుగా ఉన్న యాల్లూరు సుబ్బారెడ్డి సైతం వైసీపీ పార్టీలోకి చేరిపోయారు. అనివార్య కారణాలవల్ల, తాను టిడిపి నుండి వైసీపీ పార్టీలో చేరిపోయినట్లు ప్రకటించారు. బుడ్డా కుటుంబానికి సుబ్బారెడ్డి వీర విధేయుడు కావడంతో, సీనియర్ నాయకులను కాదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఏ కోడూరు లోని వ్యవసాయ పరపతి సహకార సంఘానికి అధ్యక్షులుగా నియమించారు. టిడిపి నుండి అధ్యక్షుడుగా కొనసాగుతున్న సుబ్బారెడ్డి వైసీపీ పార్టీలో చేరిపోవడం అందరిని విస్మయానికి గురిచేసింది. మరోవైపు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు వడ్డు వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో రైతులు సాగునీరు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడ్డారని, ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తాను వైసీపీలోకి చేరిపోయినట్లు వెంకటరెడ్డి ప్రకటించడం జరిగింది. ఇరువురు నాయకులు వైసిపి పార్టీలోకి చేరిపోయేందుకు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి ప్రధాన పాత్ర వహించారని ప్రచారం జరుగుతూ ఉంది.

**టిడిపి అభ్యర్థికి మద్దతుగా వడ్డు ప్రచారం**

గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వడ్డు నాగమ్మకు మద్దతుగా టిడిపి నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి ఏ కోడూరు గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో ఎలాంటి పదవులు లేకపోయినప్పటికీ గ్రామ సమస్యల పరిష్కార విషయంలో వడ్డు మధుసూదన్ రెడ్డి ఎనలేని కృషి చేశారు. పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సందర్భంగా వారికి ఉడత భక్తి గా సాయాన్ని అందించారు. గ్రామంలో ప్రజలు అనారోగ్య పరిస్థితులకు గురైనప్పుడు, వారిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వద్దకు తీసుకొని వెళ్లి ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్డు నాగమ్మ వడ్డు మధుసూదన్ రెడ్డికి పిన్నమ్మ కావడంతో, ఆమెకు మద్దతుగా పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలో బుధవారం నుండి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వడ్డు మధుసూదన్ రెడ్డి వెంట టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి పటాన్ అన్వర్ ఖాన్, మోహన్ రెడ్డి, చిన్న శంకర్ రెడ్డి , నొస్సం వెంకట్రామిరెడ్డి ,తోటపల్లి రామలింగం, తెలుగు చెంచన్న,
శంకర్ రెడ్డి ,నాగ పుల్లయ్య, శేసి రెడ్డి బిజ్జం సుబ్బారెడ్డి ,కంబగిరి రాముడు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఏకోడురు గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ తరఫున సర్పంచ్ గా పోటీ చేస్తున్న వడ్డు నాగమ్మను గెలిపించాలని వడ్డు మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం.

**● 1,303 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి.. ఓటర్ స్లిప్‌తో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరి. ● డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

ఆదోని (పల్లె వెలుగు): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఏ. సిరి తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తనిఖీ చేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ సిబ్బందికి కల్పించిన సదుపాయాలు, భోజనం, తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన ఎన్నికల సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.

**148 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు**

జిల్లాలో మొదటి విడతలో మొత్తం 148 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వీటిలో 13 సర్పంచ్ స్థానాలు, 501 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని చెప్పారు. మిగిలిన స్థానాలకు సంబంధించి మొత్తం 1,303 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ ఎన్నికల సామగ్రిని సిద్ధం చేశామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది నియామకానికి రెండుసార్లు ర్యాండమైజేషన్ నిర్వహించడంతో పాటు మూడో విడత ర్యాండమైజేషన్ కూడా పూర్తి చేశామని చెప్పారు. సిబ్బందికి రెండుసార్లు శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.

**సిబ్బందికి మెరుగైన సదుపాయాలు**

ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. గత ఎన్నికల్లో భోజన నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ఈసారి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని పేర్కొన్నారు.

పోలింగ్ ముగిసేలోపు సిబ్బందికి భోజనం అందేలా మధ్యాహ్నం 12.30 గంటలకే భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.



**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, లెక్కింపు పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటిస్తామని వెల్లడించారు.

పోలింగ్ సిబ్బందిని రూట్ అధికారులు, జోనల్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**ఓటర్ స్లిప్ ఒక్కటే గుర్తింపు పత్రం కాదు**

ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు ఓటర్ స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం అనుమతించిన 20 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఓటర్ స్లిప్ కేవలం పోలింగ్ కేంద్రం, ఓటరు వివరాలను తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని, అది ఒక్కటే గుర్తింపు పత్రంగా పరిగణించబడదని స్పష్టం చేశారు. కేవలం ఓటర్ స్లిప్‌తో వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం ఉండదని తెలిపారు.

**అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ**

జిల్లాలో 368 హైపర్ సెన్సిటివ్, 408 సెన్సిటివ్, 746 సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీకి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అవసరమైన చోట్ల ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా కూడా వీడియోగ్రఫీ నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**మీడియాకు 5 నుంచి 10 సెకన్ల సమయం**

మీడియా ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లి గరిష్టంగా 5 నుంచి 10 సెకన్ల పాటు ఫొటోలు, వీడియోలు తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అయితే ఓటు గోప్యతకు భంగం కలిగించేలా ఓటింగ్ కంపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లడం, ఓటరు ఓటు వేసే ప్రక్రియను చిత్రీకరించడం పూర్తిగా అనుమతించబడదని స్పష్టం చేశారు.

**గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక చర్యలు**

ఎన్నికల విధుల్లో ఉన్న గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వారి నియామకాలను రద్దు చేసి రిజర్వ్‌లో ఉన్న ఇతర సిబ్బందితో భర్తీ చేస్తున్నట్లు వివరించారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీవో అరుణ దేవి, ఆదోని ఏఎస్పీ జయశర్మ, ఆదోని నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ సెట్కూరు సీఈవో వేణుగోపాల్, డీఎల్‌పీవో తిమ్మక్క, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నాగరాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధికి పట్టం కడుతున్న ప్రజలు- జిల్లా పరిషత్ చైర్మన్



బనగానపల్లె, నవంబర్ 25, పల్లెవెలుగు రాష్ట్రంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధికి పట్టం కడుతున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం అయినా,బ్యాలెట్ పత్రాలైన ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వానికే ఉంటుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఘనవిజయం కట్టబెట్టారని తెలిపారు సర్పంచ్ ఎన్నికల్లో కూడా కూటమి బలపరిచిన అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .కార్పొరేషన్, నగర పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా పనిచేసిన విధంగానే రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కలిసి పనిచేస్తాయని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒకే ప్రభుత్వం ఉంటే అన్ని దశల్లోనూ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ హయాంలో రిగ్గింగ్‌లు, దాడులు, దౌర్జన్యాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. 40 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు. 2024లో ఈవీఎంల ద్వారా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలను గెలిపించిన విధంగానే, ప్రస్తుతం బ్యాలెట్ల ద్వారా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి పరుగులు పెట్టించవచ్చని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలబెట్టామని, సామాజిక సమీకరణాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు.వైసీపీ హయాంలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 16,800 మంది రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయారని విమర్శించారు. ప్రస్తుతం 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తే, వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ పరంగా 40 శాతం మేర రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి బాటలు వేశామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ మేయర్, చైర్‌పర్సన్ ఎన్నికల్లో ప్రజలే నేరుగా ఎన్నుకునే అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో సంభవించిన రెండు పెద్ద విపత్తుల సమయంలో కూటమి ప్రభుత్వం సమర్థ నాయకత్వంతో నష్ట నివారణ చర్యలు చేపట్టిందని తెలిపారు. తుఫాను కంటే వేగంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేసి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో తీవ్రత ఉన్నప్పటికీ, ప్రభుత్వం సమర్థవంతమైన సాగునీటి నిర్వహణతో పరిస్థితులను నియంత్రిస్తోందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమని, ప్రతి గ్రామాన్ని ప్రగతి బాటలో నడిపించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పంచాయతీ ఉప సర్పంచ్ టంగుటూరు శ్రీనివాసులు, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, టిడిపి నాయకులు రాయలసీమ సలాం, గోవిందిన్నె మనోహర్, చింతలాయ పల్లె చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ, గౌరవం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత





రాజమహేంద్రవరం, నవంబర్ 25 అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మానసికంగా ఎంతో శక్తివంతులని, కుటుంబ వ్యవస్థలో మార్పు, పరస్పర గౌరవం, అనధికారిక విద్య ద్వారా లింగ సమానత్వం సాధించాలని అన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతి మాతతో పోల్చే స్త్రీలపై హింస జరగడం సమాజంలోని అపరిపక్వతకు నిదర్శనమని, అటువంటి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వి.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ, పురుషులు సమానమేనని, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ హింసకు పాల్పడేవారు, ప్రేరేపించేవారు చట్టపరంగా బాధ్యులవుతారని హెచ్చరించారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ అక్కమాంబ మాట్లాడుతూ గర్భస్థ దశ నుంచే లింగ వివక్ష మొదలవుతోందని, పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి, చెడు స్పర్శల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ భారతి మాట్లాడుతూ అన్ని చోట్లా మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలు తమ ఫోన్లలో శక్తి యాప్ వేసుకోవాలని, ఆపద సమయంలో రెడ్ బటన్ నొక్కి పోలీసుల తక్షణ సహాయం పొందాలని వివరించారు. గైనకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, ఇతర అధ్యాపకులు, పీజీ వైద్యులు, సీనియర్ రెసిడెంట్లు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల పాత్రాభినయం, గోడపత్రికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, వైద్య, పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు

# మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి : సర్పంచ్ అభ్యర్థి షేక్ మహబూబ్ బీ

**మంచం, గౌను గుర్తులపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థన**



గిద్దలూరు, నవంబర్ 25 అంబవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు ప్రచార జోరును మరింత పెంచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ మహబూబ్ బీ బుధవారం గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని అభ్యర్థించారు. మహిళగా గ్రామ రాజకీయాల్లోకి వచ్చి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నానని, ఒక్క అవకాశం ఇస్తే మీరు వేసే విలువైన ఓటు గ్రామ బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ అంబవరం పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వివరించారు. ఇదే సమయంలో ఏడవ వార్డు అభ్యర్థి బడకురవ విజయలక్ష్మి సైతం తన వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ఆశీస్సులు తీసుకుంటూ ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా తనకు మంచం గుర్తుపై, ఏడవ వార్డు అభ్యర్థి బడకురవ విజయలక్ష్మికి గౌను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని షేక్ మహబూబ్ బీ ఓటర్లను కోరారు. ప్రచారంలో అభ్యర్థులకు గ్రామస్తులు, మహిళలు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో శిరిపిరెడ్డి నారాయణరెడ్డి, శిరిపిరెడ్డి సూర్యనారాయణ, ఒంటెద్దు లక్ష్మిరెడ్డి, షేక్ మహబూబ్ బాషా, దూదేకుల పెద్ద కాశయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు




## 31వ రోజుకు చేరిన నల్లిమిల్లి వెంకటరావు అన్నదాన యజ్ఞం



రాజమహేంద్రవరం, నవంబర్ 25 ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే సంకల్పంతో ఎన్‌వీబీ వెంచర్స్ ప్రతినిధి నల్లిమిల్లి వెంకటరావు చేపట్టిన అన్నదాన కార్యక్రమం బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. రాయుడుపాకలు, పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప, భవానీ దీక్షాధారులు, ఇతర దైవ దీక్షలు స్వీకరించిన భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీక్షా నియమాలు పాటిస్తున్న స్వాములకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో భిక్ష, అన్నప్రసాదం అందిస్తూ భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఐదేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నల్లిమిల్లి వెంకటరావు ఈ 41 రోజుల అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం వచ్చే నెల శనివారం వరకు కొనసాగనుందని, ఇప్పటికే 31 రోజులు పూర్తిచేసుకోవడం పట్ల భక్తులు అభినందనలు తెలుపుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలనే ఉద్దేశంతో త్వరలో ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు నల్లిమిల్లి వెంకటరావు వెల్లడించారు

## సాయి చైతన్య కళాశాల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాకు విశేష స్పందన



గిద్దలూరు, నవంబర్ 25 పట్టణంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరై ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా మొత్తం 74 మందిని వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారమే లక్ష్యంగా తమ కళాశాల ముందుకు సాగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జాబ్ మేళాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు

## కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి



రాజమండ్రి, బుధవారం: రాజమండ్రి, నవంబర్ 25 ) నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగరంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. దీనిలో భాగంగా మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవితో పాటు ఆరు వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి ఆయా ప్రాంతాల్లో భారీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత 34వ (కొత్తది 52) వార్డు అభ్యర్థి చిక్కాల రామసీత, 35వ (కొత్తది 53) వార్డు అభ్యర్థి కరగాని మాధవి, 38వ (కొత్తది 57) వార్డు అభ్యర్థి బుడ్డిగ వెంకట రమణి, 39వ (కొత్తది 55) వార్డు అభ్యర్థి యాళ్ల పద్మావతి, 40వ (కొత్తది 56) వార్డు అభ్యర్థి సింహా వెంకటేష్, 41వ (కొత్తది 61) వార్డు అభ్యర్థి నందివాడ రూపాదేవిలకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి వార్డులోనూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రచార ర్యాలీలు కోలాహలంగా సాగాయి. అడుగడుగునా ప్రజల నుంచి లభించిన విశేష స్పందన ర్యాలీలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక ప్రజలను కలుస్తూ కూటమి అభ్యర్థులను పరిచయం చేశారు. నగర సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవితో పాటు కార్పొరేటర్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థుల ఎన్నికల గుర్తులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు

## సర్పంచ్ కురువ లక్ష్మి గెలిపించండి ,,,,,,

**జిల్లా ఉపాధ్యక్షులు వై .ప్రదీప్ రెడ్డి,,,,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 25 మంత్రాలయం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ జోరందుకుంటోంది. ఈ నేపథ్యంలో వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కురువ లక్ష్మి కి మద్దతుగా యువ నాయకులు వై. ప్రదీప్ రెడ్డి గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను, ఓటర్లను ఆప్యాయంగా కలుసుకుంటూ కురువ లక్ష్మి కి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని, ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నెలకొంది. రానున్న ఎన్నికల్లో కురువ లక్ష్మి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com